మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పోటా పోటీగా సీఎం కప్ క్రికెట్ టోర్నీ



**సిద్దిపేట అర్బన్, జనవరి 26, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రొ॥జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ సీజన్ 2వ రౌండ్ విజయవంతంగా కొనసాగుతుంది. ఆదివారం నిర్వహించిన టోర్నీ లో 8 జట్లు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్‌లో ఎల్లమ్మ జాలు, పెద్దలింగారెడ్డిపల్లి సాయిరాం జట్టు, ఎస్‌డిసిఎ జట్టు, జిఎన్ఆర్ జట్లు గెలుపొందగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లను నిర్వహకుల చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెందిరెడ్డి నరేందర్‌రెడ్డి, రాజేశం, బాలరాజు, శివకుమార్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



గణతంత్ర దినోత్సవ వేడుకల దృశ్యం

**కంది, జనవరి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆదివారం 76వ గతణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయ భవనంపై ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బులక్ష్మి జాతయ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్-1 జి సురేందర్, సబ్ రిజిస్ట్రార్-2 మహమ్మద్ అఫ్జల్, అధికారులు, నాయకులు విష్ణువర్ధన్‌గౌడ్, ఖాజా ఆహ్మద్ ఖాన్, మునీర్ సిద్దిఖీ, రామ్‌మోహన్, రాఘవేందర్‌రెడ్డి, యండి సాజీద్, మాణిక్యం, మహ్మద్ అజర్, రేఖా, గంగిరెడ్డి, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఎంపి రఘునందన్‌రావు

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి
### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**రామచంద్రాపురం, జనవరి 26, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించుతూ ఆటపాటల్లో పాల్గొనే విధంగా చూడాల్సిన అవసరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యాక్రమానికి ఎంపి రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు అందచేశారు. విద్యార్థులకు తరగతి గదులకే పరిమతం కావద్దని ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శంషాబాద్ రాజు, తెల్లాపూర్ బిజెపి అధ్యక్షులు రాంబాబు, తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరగారి రమణ, కార్యనిర్వాహక సభ్యులు రవి, రమణ, రవీందర్, సైన్స్ ఫెయిర్ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



లబ్దిదారులకు సంక్షేమ పథకాల పత్రాలు అందచేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట, జనవరి 26, ప్రభాతవార్త:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి తండాలో ప్రజాపాలన 4 సంక్షేమ పథకాలను కలెక్టర్ లాచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గ్రామంలో 105 మందిని గూడు లేని వారిగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సర్టిఫికెట్లు అందచేశామన్నారు. 90 మందికి రైతు భరోసా అందించడంతో పాటు 26 మందికి ఆహార భద్రత కార్డులు, 44 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలను అందచేయడం జరిగిందన్నారు. అర్హులైన లబ్దిదారులకు 4 సంక్షేమ పథకాల అమలుకు ఆదివారం శ్రీకారం చుట్టామన్నారు.

**-కార్యక్రమంలో స్వల్ప వాగ్వివాదం...**

సంక్షేమ పథకాల అమలు కార్యక్రమంలో స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ లబ్దిదారుల ఎంపికలో అనర్హులను గుర్తించారని, అర్హులను విస్మరించారని, పథకాలు పూర్తి స్థాయిలో ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ నాయకులు అందుకు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదానికి దారి తీసింది. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్‌బాబు, ఎంపిడిఓ విష్ణువర్ధన్, తహసీల్దార్ సతీష్, ఏఓ నాగమాధురి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మాజీ కో-ఆప్షన్ సభ్యులు గౌస్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, రాము, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, ఏడుపాయల ఆలయ కమిటి మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, రాజశేఖర్, సూఫీ, సతీష్ గణేష్ నాని, ఆయా శాఖల అధికారులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియ
### జిల్లా కలెక్టర్ మను చౌదరి



ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**కోహెడ, జనవరి 26,ప్రభాతవార్త :** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల ప్రారంభోత్స కార్యక్రమాన్ని మండల పరిధిలోని పోరెడ్డిపల్లిలో ఆదివారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రారంభించారు. అంతకు ముందు సిఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని ప్రదర్శించారు. అనంతరం గ్రామంలో 125 మంది ఇందిరమ్మ ఇండ్లు, 31 మంది కొత్త రేషన్ కార్డులు, 29 రేషన్ కార్డులలో సభ్యుల చేర్పు, 410 మందికి రైతు భరోసా, 18 మందికి ఆత్మీయ రైతు భరోసా పథకాల మంజూరు ఉత్తర్వులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిరందం కొనసాగుతుందన్నారు. అర్హత ఉండి పథకం ద్వారా లబ్దిపొందని వారు ఉంటే మండల కేంద్రంలోని ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, పిడి హౌజింగ్ దామోదర్‌రావు, ఎఎంసి చైర్మన్, ఎంపిడిఓ, తహశీల్దార్ సురేఖ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకే అభివృద్ధి సంక్షేమ పథకాలు

## ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఘనంగా గణతంత్ర వేడుకలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మహానుభావులు కలలుగన్న భారతావనని నిర్మించడానికి ప్రతి ఒక్కరం పునరంకితం అవుదామని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర వేడుకల్లో అయన జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం సీపీ డా॥ అనురాధతో కలిసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన, పారదర్శక పాలనతో అన్నివర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమాన అవకాశాలు, దక్కాలన్న లక్ష్యంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు ప్రతి ఒక్కరిని అలంరించాయి. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సీపీ డా॥అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ స్టేడియంలో..**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 26 ప్రభాతవార్త:** నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ మహేందర్, వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు శాఖల శకటాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు పాటలు



డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ జెండాను అవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ మిక్కిలేని మను చౌదరి

ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో..**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జాతీయ జెండాను అవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎవో రెహమాన్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తు కలెక్టర్ రాహుల్ రాజ్

జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈఓ జాతీయ జెండాను అవిష్కరించారు. సీపీ కార్యాలయంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ జాతీయ జెండాను అవిష్కరించారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ మధు, టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో సీఐ ఉపేందర్, రూరల్ సీఐ కార్యాలయంలో సీఐ శీను తదితరులు జాతీయ జెండాలను అవిష్కరించారు. అలాగే అర్టీఓ కార్యాలయంలో ఇంచార్జి డిటిఓ కొండల్ రావు,, సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు కలకుంట్ల రంగచారి జాతీయ జెండాను అవిష్కరించారు. కళాశాలలు, పాఠశాలల వద్ద ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు జెండాలను అవిష్కరించారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..**



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను అవిష్కరిస్తున్న డిసిసి అధ్యక్షులు నర్సా రెడ్డి

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు పట్టణంలోని లాల్‌కమాన్‌తో పాటు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాలను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..**

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కారా ్యలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు తూంకుట నర్సా రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ సూర్యచంద్రవర్మ ఎం.డి.ఇమామ్(అత్తు), గంప మహేందర్ రావు, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, సాకి అనంద్, వహీద్‌ఖాన్, పూజల గోపికృష్ణ, కలీం, బొమ్మల యాదగిరి, పద్మ లక్ష్మీ, మధు, గాయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో..**

జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు



అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

# పారదర్శకంగా ప్రభుత్వం పథకాలు

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం
## రూ.168కోట్లతో త్వరలో సింగూరు కాలువల లైనింగ్ పనులు ప్రారంభం

**జోగిపేట,జనవరి 26,ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో తమ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందచేస్తుందని, పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయటం జరుగుతుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం నాడు అందోలు మండలం నేరెడిగుంట గ్రామాల్లో ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు ఆత్మీయభరోసా, రైతుభరోసా పథకాలను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులకు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరెడిగుంటలో గతంలో 250మందికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు.

సింగూరు ప్రాజెక్టు నుంచి సేద్యానికి సింగూరు నీరు ఇచ్చేందుకు గతంలో తమ హయాంలోనే సింగూరు కాలువలు తవ్వించటం జరిగిందని, వాటికి కనీసం మరమ్మతులు కూడా గత ప్రభుత్వం చేయలేకపోయిందని మంత్రి దామోదర్ ఆరోపించారు. ప్రస్తుతం ఈ కాలువల లైనింగ్ పనులకు రూ.168కోట్లు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని, త్వరలో ఈ పనులు ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,



సమావేశంలో మాట్లాడుతున్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

డిఆర్‌డిఓ జ్యోతి, అందోలు ఆర్డీవో పాండు, జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబ, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావు, అందోలు తహశీల్దారు విష్ణుసాగర్ పాల్గొన్నారు.

గ్రామంలోనే పిహెచ్‌సి ఉండేలా స్థలం ఎంపిక చేయండి

నేరెడిగుంట గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేస్తానని ప్రకటించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆ మేరకు ఆదివారంనాడు గ్రామస్తులు సూచించిన స్థలంలో శంఖుస్థాపన చేసేందుకు వెళ్లినప్పటికీ, ఆ స్థలాన్ని మార్చాలని గ్రామస్తులు, అధికారులకు సూచించారు. మొదట్లో ఎంపిక చేసిన స్థలం గ్రామస్తులకు సౌలభ్యంగా ఉండదని, గ్రామస్తులకు చాలా దూరంగా ఉంటుందని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం గ్రామంలో ఉండేలా స్థలాన్ని ఎంపిక చేయాలన్నారు. ఈ మేరకు గ్రామంలోనే అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేస్తే బాగుటుందనే అభిప్రాయానికి వచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న సెట్విన్ చైర్మణ్ గిరిధర్‌రెడ్డి

## అర్హులందరికీ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ధ్యేయం
### సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిండమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిరాగ్‌పల్లిలో 4 సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని పురష్కరించుకుని లబ్దిదారులకు ధృవపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఫ్ సెక్రటరీ హరిచందన, అదనపు కలెక్టర్ మాధురి, ఆర్‌డిఓ రాంరెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, ఏడిఓ బిక్షపతి, నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, మండల కాంగెస్ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 26 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జాతీయ జెండాను మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు కృష్ణారెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు, భీమరి కిషోర్, ఆర్‌కే. శ్రీనివాస్, జయరాజ్, యశోద, గాయత్రి, సులోచన, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పట్టణ పార్టీ కో-కన్వీనర్‌లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి, జుబేర్, మాజీ కౌన్సిలర్‌లు చంద్రకళ, మాయ మల్లేశం, సలాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. జాతీయ పతాకాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ ఆవిష్కరించి, మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన ప్రజాస్వామ్య విలువలను అందరూ కాపాడటానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల కోసం మరిన్ని మోలిక వసతులు ఏర్పాటు చేయడానికి కళాశాల కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

## కాంగ్రెస్, తెలుగుదేశంతోనే రాష్ట్రానికి అన్యాయం
### మాజీ మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, జనవరి 26 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటే తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలే కారణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఆదివారం శోభ గార్డెన్‌లో నిర్వహించిన మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలన చేతగాకనే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తిడుతున్నారని ఎద్దేవ చేశారు. సంవత్సర కాలం నుండి కాంగ్రెస్ పార్టీ చేసిందేమీలేదని, ప్రతి ఒక్కటి దరఖాస్తు చేసుకోమని చెప్పి మూడు దఫాలుగా దరఖాస్తులు తీసుకుంటున్నారు తప్ప ఏ ఒక్క పథకాన్ని అమలు చేసిందిలేదన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఏ దరఖాస్తు లేకుండానే రాష్ట్రంలో 69 లక్షల మంది రైతులకు 73వేల కోట్ల రూపాయలు రైతుబంధు పథకం కింద అందజేశారని, 13 లక్షల మందికి కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు ఇచ్చారని, ఏ దరఖాస్తు లేకుండానే కెసిఆర్ కిట్ లాంటి అనేక సంక్షేమ పతకాలు పార్టీలకతీతంగా అందజేసిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి ఉండి మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సభలో రైతు రుణమాఫీ పేరిట 2,750 కోట్ల రూపాయలను చెక్కును రైతులకు అందజేస్తే చెక్కు బౌన్స్ కావడం ఏమిటని, ముఖ్యమంత్రి కుర్చీ పరువు తీస్తున్నావని విమర్శించారు. హామీలను అమలు చేయాలని నిలదీయాలన్నారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ, మాజీ కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

**కొల్చారం, జనవరి 26 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలో బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, పాండు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యాద్ అక్రమ్, శ్రీశైలం, చిన్న ఘనపూర్ పీఏసీఎస్ చైర్మన్ మంద నాగయ్య, కిష్టాపూర్, చిన్న ఘనపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమేష్, ప్రభాకర్, సత్యం, వీరేందర్, దొంకెన స్వామి, చౌరిగారి నర్సింలు, విఠల్ గౌడ్, గోవర్ధన్, శివ, శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.





జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

## ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

**ముషీరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ముషీరాబాద్ చౌరస్తాలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిధిగా హాజరై జెండా ఆవిష్కరించారు.

**టీడీపీ కార్యాలయంలో:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీకార్యాలయంలో జాతీయ పతాకాన్ని సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీందర్‌చారి, శ్యాంసుందర్, ఝూన్సీ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రంగారెడ్డిజిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ముషీరాబాద్‌జోన్ దోమలగూడ డివిజన్‌కమిటీ ఆధ్వర్యంలో మైసమ్మ బండబస్తీలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యాదర్శి ఎం.డి. జావిద్, బస్తీ అధ్యక్షులు కృష్ణ, డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో...**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం వాడవాడల 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జాతీయ పథాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకున్నారు.

**మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో..**



జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్

**నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, కమీషనర్ సాబేర్‌అలి, ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

**తెలుగు విశ్వవిద్యాలయంలో...**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాడవాడలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు.

అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

**జీడిమెట్లలో...**

**జీడిమెట్ల, జనవరి 26, ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ దీప్తిరెడ్డి స్వాగతం పలికారు. టీవీఆర్ సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్‌నగర్, టీవీఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీలో ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ మోడల్ హై స్కూల్‌కి మారుతీ ప్రేమ్ సాగర్ ముఖ్య అతిథులుగా, ఎస్ఆర్ నాయక్ నగర్ సత్యవాణి విద్యా నికేతన్ స్కూల్‌కి ఎస్ఐ సత్యనారాయణ ముఖ్యఅతులుగా పాల్గొని జండా ఎగరవేశారు. విద్యార్థిని విద్యార్థులు దేశభక్తితో స్వతంత్ర సమరయోధులను తలపిస్తూ సంస్కృతిక నృత్య ప్రదర్శనలు హిమాలయ పర్వతాలను తలపించే పిరమిడ్స్ చేస్తూ వాటిపై జెండాను నిలిపి దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ సత్యవాణి పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సుభాష్‌నగర్ డివిజన్‌లో...**

**జీడిమెట్ల, జనవరి 26, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధకాలనీలలో, పాఠశాలలో జాతీయ జెండాను కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కార్పొరేటర్ తనయుడు సోమశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ, విజయ్ కుమార్, తిరుపతి, ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షులు జహంగీర్, రాజు గౌడ్, స్థానిక పార్టీ నాయకులు, వివిధ కాలనీ కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేటలో...**

**నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఎగరవేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద, 11వ డివిజన్ మెయిన్ రోడ్ ఆలివ్ స్వీట్‌షాప్, కొలన్ తులసిరెడ్డి కాలనీ పార్కు, 12వ డివిజన్ వాటర్ ట్యాంక్, 14వ డివిజన్ బాలాజీ నగర్ వినాయక వినాయక మండపం వద్ద, 13వ డివిజన్ పోచమ్మ టెంపుల్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద, 29 డివిజన్ బండారి లేఔట్ ఆటో స్టాండ్, 30వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీ వద్ద, 191 ఎన్.టి.ఆర్ కాలనీ, 31,32,33వ డివిజన్ మదర్ తెరిసా, ఆటో స్టాండ్ ఇందిరన్న కాలనీలలో త్రివర్ణ పతాకం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని భారీ మువ్వన్నెల పతాకాన్ని పట్టుకొని ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యూత్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పురపాలక సంఘం కొంపల్లి కార్యాలయంలో...**

**కొంపల్లి, జనవరి 26, ప్రభాతవార్త :** జాతీయ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉదయం. 815 గంటలకు పురపాలక సంఘం కొంపల్లి కార్యాలయము ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించడం జరిగింది. తదుపరి దూలపల్లి వార్డ్ కార్యాలయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె .శ్రీహరి, వైస్ చైర్‌పర్సన్ రాత్లవాత్ గంగయ్య నాయక్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సన్న కవిత శ్రీశైలం యాదవ్, డిప్యూటీ ఇంజనీర్ ఆర్. నరేష్, మున్సిపల్ మేనేజర్ యస్. వెంకటేశం కార్యాలయ అధికారులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ పతకానికి వందనం చేస్తున్న శ్రీశైలంయాదవ్ తదితరులు

# గౌడ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త**

గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజులలో గౌడ సామాజిక వర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. గౌడ వృత్తి చేసే వారందరికీ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాతమయ్య రక్షణ కవచం (సేఫ్టీ కిట్స్) ఇస్తున్నామని వృత్తి ఆధునీకరణతో పాటు గౌడ కుల ఆత్మగౌరవ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ట్యాంకు బండ్ మీద పెడతామని, త్వరలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జిల్లాగా నామకరణం చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలు అన్ని అమలు చేస్తున్నామని మిగిలిన వాటినీ అమలు చేస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా చేసి ఎన్నికల్లో బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం ఉండేలా చూస్తామని పేర్కొన్నారు. మాది ప్రజా ప్రభుత్వం, ప్రజాపాలన తెలంగాణలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, అయిల వెంకన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుర్గా గౌడ్, మూల వెంకటేశ్వర్లుగౌడ్, బిక్కు బుచ్చయ్యగౌడ్, కొనపురం ఆంజనేయులుగౌడ్, వట్టికుటి రామారావుగౌడ్, గుర్రం దేవేందర్ గౌడ్, శేఖర్‌గౌడ్, రాజాగౌడ్, పుదారి రాజుగౌడ్, రంగన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరగౌడ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



పద్మారావుగౌడ్‌ను పరామర్శిస్తున్న మర్రి శశీధర్‌రెడ్డి తదితరులు

## పద్మారావుగౌడ్‌ను పరామర్శించిన మర్రి శశీధర్‌రెడ్డి

**సికింద్రాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :** ఇటీవల గుండె పోటుకు చికిత్స పొంది కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను ఆదివారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలుసుకొని పరామర్శించారు. భాజపా సీనియర్ నేత, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, నేతలు మర్రి పురురవ రెడ్డి, నర్సింగ్ రావు, దయానంద్, ఈశ్వర్ తదితరులు పద్మారావు గౌడ్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ పాలకవర్గానికి వీడ్కోలు సమావేశం



మేయర్‌ను సన్మానించిన సభ్యులు

**నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాబేర్‌అలి, అధికారులు మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డిని, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్‌ని, కార్పొరేటర్లను, కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేశామన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో భాగస్వామ్యులైన డిప్యూటీ మేయర్, కమిషనర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ అందరి సమన్వయంతోనే ఇది సాధ్యమైందని, మాకు మొదటి నుండి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాకు ప్రజాప్రతినిధులుగా అవకాశాన్ని కల్పించిన కార్పొరేషన్ ప్రజలకు ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలలో ఉంటూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు కమిషనర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు ,ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 'స్వప్నల ప్రేమికుడు' పుస్తకం ఆవిష్కరణ

**సైఫాబాద్, జనవరి 26 ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా స్మృతిలో యువ కవులు రాసిన కవితల సంకలనం 'స్వప్నల ప్రేమికుడు' పుస్తకావిష్కరణ ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సభలో ప్రముఖ సాహిత్య విమర్శకుడు ఎ.కె. ప్రభాకర్, కథా రచయిత్రి తాయమ్మ కరుణ, వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా మన మధ్యలేక పోయినప్పటికి యువ కవులు అద్భుతంగా కవితలను రాశారని కొనియాడారు. తొలుత ఈ పుస్తకాన్ని సాయిబాబా సోదరుడు రాందేవ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు లావణ్య, చరణ్, రాముఉ, అమృత రాజు, హాథిరామ్ తదితరులు పాల్గొన్నారు.



స్వప్నల ప్రేమికుడు పుస్తకాని ్న ఆవిష్కరిస్తున్న ప్రముఖుల



క్లబ్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ సీవీ ఆనంద్

## ఘనంగా డెక్కన్ క్లబ్ 125వ ఆవిర్భావ వేడుకలు

**కంటోన్మెంట్, జనవరి 26 ప్రభాతవార్త :** మారేడుపల్లి డెక్కన్ క్లబ్ 125వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. డెక్కన్ క్లబ్ ప్రతినిధులు, మెంబర్స్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ పాల్గొన్నారు. కలిసి మెలిసి వేడుకల్లో పాల్గొన్న క్లబ్ మెంబర్స్‌కి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆటపాటలతో సందడిచేశారు. కార్యక్రమంలో డెక్కన్ క్లబ్ అధ్యక్షులు స్వరూప్, ఉపాధ్యక్షులు ముఖేష్, కార్యదర్శి ఎంఎస్ శ్యామ్, కోశాధికారి వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సిహెచ్ చింతపందు మల్లేష్, సప్తగిరి, కుమారస్వామి, నరసయ్య, అనురాధ, మోహన్ బాబు, శ్రీరామ్ పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివద్ధే లక్ష్యం : మేయర్



సెంట్రల్ రిసోర్స్ పార్క్ షెడ్డును ప్రారంభించిన మేయర్

**నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్యే లక్ష్యమని మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం 20,21వ డివిజన్ల పరిధి డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్ళ వద్ద నిర్మించిన డి.ఆర్.సీ.సీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) సెంట్రల్ రిసోర్స్ పార్క్ (సీపీఆర్) షెడ్డును మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ సాబేర్ అలి, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాట ఇస్తే వెనక్కి తగ్గదు: లక్‌పతి యాదగిరిగౌడ్

**హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని పిసిసికార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్ అన్నారు. ఆదివారం ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో నల్లకుంట డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ జ్యోతి యాదగిరిగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొలుపునూరి కృష్ణగౌడ్ తదితరులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ వెనక్కి తగ్గదని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరూపిస్తోందన్నారు. భారతదేశానికి నేడు అత్యంత పవిత్రమైన రోజు అని, దేశ రాజ్యాంగాన్ని ఆమోదింప చేసుకున్నరోజు అని గుర్తు చేశారు.



ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో జెండాకు వందనం చేస్తున్న లక్‌పతి యాదగిరిగౌడ్, చిత్రంలో జ్యోతి, కృష్ణగౌడ్ తదితరులు

# రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాటించాలి

## డిఆర్‌టి కోల్‌కతా చైర్‌పర్సన్, జస్టిస్ అనీల్ కుమార్ శ్రీవాస్తవ

**హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని డిఆర్‌టి కోల్‌కతా చైర్‌పర్సన్, జస్టిస్ అనీల్‌కుమార్ శ్రీవాస్తవ అన్నారు. 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా హైదరాబాద్ డిఆర్టీ (డిఆర్‌టి డెట్స్ రికవరీ ట్రిబ్యునల్) ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. రాజ్యాంగాన్ని పక్కాగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జస్టిస్ అనీల్‌కుమార్ శ్రీవాస్తవ చెపుతూ రాజ్యాంగంలోని విలువల కోసం లాయర్లు కృషి చేయాలని తెలిపారు. పెండింగ్ కేసులను పరిష్కరించడంలో న్యాయవాదుల సహాయ సహకారాలు ఎంతోఅవసరం అని తెలిపారు. యువలాయర్లు సీనియర్ న్యాయవాదులను ఆదర్శంగా తీసుకోవాలని జస్టిస్ శ్రీవాస్తవ తెలిపారు. అనంతరం డిఆర్టీ1, డీఆర్టీ2 ప్రిసైడింగ్ అధికారులు, గుమ్మడి గోపీచంద్, రామేశ్వర్ గంగారామ్ కోశే, అసోసియేషన్ ప్రెసిడెంట్ జికె దేశ్ పాండే, జనరల్ సెక్రటరీ డి.రాఘవులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిఆర్టీ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు పతకాలను అందజేశారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులను డిఆర్టీ కోల్‌కతా చైర్‌పర్సన్ జస్టిస్ అనీల్ కుమార్ శ్రీవాస్తవ, డిఆర్టీ1, డీఆర్టీ2 ప్రిసైడింగ్ అధికారులు, అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తెలంగాణ ఎన్‌సిసి నేవల్ యునిట్ కేడెట్స్ నిర్వహించిన పెరేడ్ పలువురిని ఆకట్టుకుంది.



డిఆర్టీబార్ అసోసియేషన్‌లో న్యాయవాదిని సత్కరిస్తున్న కోల్‌కత్తా డిఆర్టీ చైర్‌పర్సన్ శ్రీవాస్తవ

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 26, ప్రభాతవార్త :** బ్రిటీష్ బానిస సంకెళ్లను తెంపి.. భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన రాజ్యాంగం అమలైన దినోత్సవాన్ని సంబరంగా చేసుకుందామని, దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిపిన గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా చేసుకుందామని కూకట్‌పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఆదివారం మూసాపేట్ గూడ్స్ రోడ్ దగ్గర గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీను తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ...**

**సికింద్రాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నామాలగుండు చౌరస్తా వద్ద చిలకలగూడ డివిజన్ ఏసీపీ జయపాల్‌రెడ్డి చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో నామాలగుండు హనుమాన్ టెంపుల్ చైర్మన్ డి.చందర్, ప్రశాంత్‌కుమార్, రాజేష్, రమేష్, విజయ్‌కుమార్, వెంకటేష్, శ్రీనివాస్, సాయినాథ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనివాస్‌నగర్‌లో...**

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మేకల కీర్తిహర్షకిరణ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌నగర్‌లో బీజేపీ నాయకులు, కాలనీవాసులు, చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, రాచామల్ల కృష్ణమూర్తి, కనకట్ల హారి, శ్యాంసుందర్, నరేష్, రాజు, హన్మాంతు ముదిరాజ్ , సాయి యాదవ్, సతీష్, రాము, నగేష్, సంపత్, శ్రీనివాస్, అర్వింద్, సురేష్, సత్యనారాయణ, రాజకుమార్, నాగరాజు, ప్రతాప్, రాకేష్, దేవేందర్, క్రాంతి, మహేష్, శోభరాణి, నాగారాణి, భాగ్యమ్మ, యాదమ్మ, సరిత, మమత, కావ్య, సుమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**బన్సీలాల్‌పేట్‌లో...**

డివిజన్‌లోని జబ్బార్ కాంప్లెక్స్, గాంధీ ఆస్పత్రి ఎదురుగా నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ప్రేమ్ కుమార్, అరుణ్, కుమార్ యాదవ్, ఫహీం, లడ్డు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు

**నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త :** తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై.. తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై.. ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మంద కృష్ణ మాదిగ. ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణమాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు. ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని, నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇది మాదిగలకు, అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టమని తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి : ఆస్కానీ మారుతిసాగర్

**జీడిమెట్ల, జనవరి 26, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు ఆస్కానీ మారుతి సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి తను ఎంచుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు ఆస్కానీ మారుతి సాగర్ సూచించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎస్సార్ నాయక్ నగర్ టివిఆర్ మోడల్ స్కూల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశి రెడ్డి ఎస్ఐ సత్యనారాయణతో కలిసి జెండా ఆవిష్కరించారు.

## రాజ్యాంగంలో హక్కులు పొందుపరచబడ్డాయి





జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్.బాల్‌రాజ్

**సైఫాబాద్, జనవరి 26 ప్రభాతవార్త:** ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ ఎదుట ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజా స్వామ్య దేశాలలో మన దేశం ఒకటగా, దేశ పౌరులకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, రక్షణ కలిగియున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని, కార్యదర్శులు నందూరి కరుణకుమారి, మారగోని ప్రవీణ్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

68వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని లోక్‌దళ్ పార్టీ కార్యాలంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకరాజేశ్వర్‌రావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అద్భుతమైన రాజ్యాంగం మనదేనని, దీన్ని కాపాడుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగానికి కట్టుబడి పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, వెంకటేష్, యాదమ్మ, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో...**





జాతయ జెండాని ఆవిష్కరిస్తున్న ప్రేమ్‌పావని

హిమాయత్‌నగర్‌లోసి సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యాలయం ఎదుట శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి .ప్రేమ్‌పావని మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి అధ్యక్షత వహించగా, సహాయకార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి, నాయకులు నెర్లకంటి శ్రీకాంత్, చెట్టుకింద శ్రీనివాస్, పడాల నళిని, మహమూద్, నజీబ్, బొడ్డుపలి కీషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌పావని, ఛాయాదేవి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ రాజ్యాంగంపై చేస్తున్న దాడిని విరమించుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను, రాష్ట్రాల హక్కులను కాలరాయవద్దుని హెచ్చరించారు.

## రామంతాపూర్ ముదిరాజ్ సంఘం క్యాలెండర్ అవిష్కరణ

**ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త :** రామంతాపూర్ ముదిరాజ్ ఐక్య సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావ్ అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అర్థికంగా, సామాజికంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అంబర్‌పేట శంకర్, గడ్డం సాయికిరణ్, వినోద్ ముదిరాజ్, రామంతాపూర్ సంఘం అధ్యక్షుడు కొంపల్లి ఉపేందర్, ఉపాధ్యక్షుడు లింగం, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

**ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త :**

ఉప్పల్ మినీ శిల్పారామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాట్యం డాన్స్ అకాడమీ డి.విజయలక్ష్మి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతో ఆకట్టున్నాయి. ఈ సందర్భంగా బ్రహ్మాంజలి, ముదకారకర, వినాయక కౌతం, తాండవ నృత్యకారి, భక్త రామదాసు, కీర్తన తదితర అంశాలను డియన్ని, యాపిత, అమూల్య,జ్యోష్ణ, భవ్యశ్రీ, లాస్య, హంవీక తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వాహకులు తెలిపారు.

